


నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

గురువారం
18-06-2026 సంపుటి : 01 సంచిక :87 పేజీలు : 08 వెల :₹ 5/-

BESQATI
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com





# హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

- భారత నావికుల రక్షణే మాకు ముఖ్యం: ప్రధాని మోదీ
- హోర్ముజ్ ఆంక్షల తొలగింపు ప్రపంచానికి అత్యంత అవసరం
- జీ7 సదస్సులో ట్రంప్‌తో ప్రధాని మోదీ కీలక భేటీ
- పశ్చిమాసియాలో శాంతికి ట్రంప్ చేసిన కృషిపై మోదీ ప్రశంసలు
- భారత్, అమెరికాల మధ్య త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం
- మోదీ నాకు అత్యంత ఆప్తమిత్రుడు, చాలా గట్టి మనిషి: ట్రంప్
- అమెరికాలో భారత్ భారీ పెట్టుబడులు: సంతోషం వ్యక్తం చేసిన ట్రంప్

3 లో

ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు. హోర్ముజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని ప్రస్తావించిన మోదీ, ప్రపంచ సముద్రాల్లో సేవలందిస్తున్న భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశాలపై ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.



టెలిగ్రామ్ యాప్ నిషేధం..
## బుర్రతక్కువ పని!

- కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్
- పేపర్ లీకులను నిరోధించడంలో ప్రభుత్వం విఫలం
- దొంగలను వదిలేసి, బాధితుల తలుపులకు తాళం వేస్తారా?
- లక్షలాది విద్యార్థుల నోట్స్, టెస్ట్ సిరీస్‌లకు ఆటంకం
- రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?: కేజ్రీవాల్ ప్రశ్న
- కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టుకు టెలిగ్రామ్

3



సైబర్ నేరస్థులు
## పరాన్న జీవులు

- ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు
- అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

3



బంగ్లాదేశ్‌లో భారీ రాముడి
## విగ్రహం ఏర్పాటు..

- ఇస్లామిక్ సంస్థల హెచ్చరికలతో నిలిచిన నిర్మాణం
- రూ.15 కోట్లతో 81 అడుగుల భారీ విగ్రహ ప్రాజెక్ట్
- నిర్మాణం పూర్తి చేయాలని హిందూ సంఘాల డిమాండ్
- ప్రధాని తారిఖ్ రెహమాన్ వైఖరిపై తీవ్ర నిరసనలు

3



రైతు సంక్షేమమే తమ
## ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- వారు ఆర్థికంగా ఎదగాలన్న దిశగా కృషి
- పేదలు సన్నబియ్యం తినాలి.. రైతులు ఆర్థికంగా ఎదగాలి
- సన్నరకాలను పండించేలా రైతు కమిషన్ సిఫారసు
- కేబినెట్ సబ్ కమిటీలో చర్చించినట్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,జూన్ 17 (మహా ప్రభ ):** రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు వేయాలని సూచించారు. పేదలు సన్నబియ్యం తినాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సచివాలయంలో భట్టివిక్రమార్క అధ్యక్షతన బుధవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు, నిల్వ సదుపాయాలపై ఈ సమీక్షలో చర్చించామని తెలిపారు.నాణ్యమైన వరి రకాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సోనామసూరికి సంబంధించి వివిధ రకాలపై ఫోకస్ పెట్టామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పుకొచ్చారు. బాయిల్డ్ రైస్ కొనుగోళ్లు

-మిగతా 3 లో

మట్టిలో మాణిక్యాలను
# వెలికితీస్తాం

ప్రభుత్వ స్కూళ్లను చిన్నచూపు చూడొద్దు

- పభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు
- ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది
- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు
- కుల వ్యవస్థ నిర్మూలనకే 'ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు'
- గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించింది
- 2034 ఒలింపిక్సే లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- మెస్సి డ్రగ్స్ ముఠా లీడర్ కాదు.. గొప్ప క్రీడాకారుడు
- విద్యార్థుల కిట్ల టెండర్లపై ఆరోపణలు అర్థరహితం
- ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి, జూన్ 17 (మహా ప్రభ ):** ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ. 15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్,

-మిగతా 3 లో

విద్య అనేది ఖర్చు కాదు.. జీవిత మార్పునకు పెట్టుబడి






ఎల్‌నినో ప్రభావంతో
# మళ్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు

- నైరుతి ప్రవేశించినా కురియని చినుకులు
- మరో వారం పాటు ఇదే పరిస్థితి ఉంటుందన్న ఐఎండీ
- తెలంగాణలో నాలుగు రోజుల పాటు తీవ్ర వడగాల్పులు
- నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నా బలహీనంగానే వర్షపాతం
- ఖరీఫ్ సీజన్‌పై ఎల్ నినో ప్రభావం: అప్రమత్తమైన కేంద్రం
- 9-10 రాష్ట్రాల అధికారులతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమీక్ష
- వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల్లో అత్యవసర ప్రణాళికల సిద్ధం

3లో



నీట్ పరీక్ష రాసే
## విద్యార్థులకు శుభవార్త

- రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**కరీంనగర్,జూన్ 17 (మహా ప్రభ ):** ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. విద్యార్థులు హాల్‌టిక్కెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ మానకొండూరు మండలం తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

-మిగతా 3 లో




## పుల్వామా తరహాలో మరో దాడికి కుట్ర..

- ఢిల్లీ పోలీసుల చేతికి చిక్కిన ఏడుగురు ఉగ్రవాదులు
- రైల్వే స్టేషన్లలో సీసీ కెమెరాలు పెట్టి సైనికులపై నిఘా
- దేశీ నంబర్ల ఓటీపీలు విదేశాలకు అక్రమ రవాణా
- పోలీసుల కళ్లుగప్పేందుకు నగదు రూపంలోనే లావాదేవీలు


**న్యూఢిల్లీ జూన్ 17 (మహా ప్రభ ):** పాకిస్థాన్ గూఢచారి సంస్థ అయిన ఐఎస్ఐ మద్దతుతో భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న అంతర్జాతీయ ఉగ్రముఠాను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేయగా.. వారిలో ఆరుగురు ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. గాజియాబాద్‌లో అరెస్టయిన ఆరుగురిలో నలుగురు గతంలో పుల్వామా ప్రాంతాన్ని సందర్శించినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి సున్నితమైన సమాచారాన్ని పాక్‌కు పంపినట్లు అనుమానిస్తున్నారు. పుల్వామా తరహాలో మరో పెద్ద దాడికి పాక్ ప్లాన్ చేస్తోందనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.

-మిగతా 3 లో



అంతరిక్షయాత్రకు సిద్ధమవుతున్న అనిల్ మేనన్

2



ఉత్తర కాశ్మీర్‌లో కుంభవృష్టి..

-పలు ఇండ్లు ధ్వంసం..

-సురక్షిత ప్రాంతాలకు తరలిన ప్రజలు

2



ఈ వ్యవహారం ఇంకెంత కాలం కొనసాగుతుంది?

2





# ఈ వ్యవహారం ఇంకెంత కాలం కొనసాగుతుంది?

-అఖిలేష్ యాదవ్



**లక్నో: 17 జూన్ మహాప్రభ**
సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)లో భారీ చీలక వస్తుందన్న ఉత్తరప్రదేశ్ మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్ వ్యాఖ్యలపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందించారు. ఈ వ్యవహారం ఇంకెంత కాలం కొనసాగుతుంది? అని ప్రశ్నించార. బీజేపీ గతంలో అనేక పార్టీలలో చీలికలు తెచ్చిందని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. 'మీకు అన్నం పెట్టేవారి భాషనే మీరు మాట్లాడతారు' అని రాజ్‌భర్‌పై మండిపడ్డారు.కాగా, ఎస్పీ ప్రతినిధి మనీష్ సింగ్ కూడా మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్ వ్యాఖ్యలపై స్పందించారు. తమ పార్టీపై వ్యాఖ్యానించే ముందు తన సొంత సామర్థ్యాలను ఆయన అంచనా వేసుకోవాలని సూచించారు. 'సమాజ్‌వాదీ పార్టీ గురించి మాట్లాడే ముందు, ఓం ప్రకాష్ రాజ్‌భర్ ముందుగా తన సొంత రాజకీయ బలాన్ని, సామర్థ్యాలను బేరీజు వేసుకోవాలి. మీ పార్టీలోని మొత్తం కార్యకర్తలు, నాయకుల సంఖ్య.. మా పార్టీలోని ఒకే ఒక్క బ్లాక్‌లో ఉన్న కార్యకర్తలు, నాయకుల సంఖ్యతో సమానం కూడా కాదు' అని అన్నారు.

# అంతరిక్షయాత్రకు సిద్ధమవుతున్న అనిల్ మేనన్



**న్యూఢిల్లీ 17 జూన్ మహాప్రభ**
ఇండో-అమెరికన్ వ్యోమగామి అనిల్ మేనన్ అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్నారు. అనిల్ జూలై 14న ప్రారంభం కానున్న అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు ఆయన మరో ఇద్దరు వ్యోమగాములు ప్యోటర్ డుబ్రోవ్, అన్నా కికినాతో కలిసి వెళ్లనున్నారు. వారు 240 రోజులపాటు కక్ష్యలో గడపనున్నారు. జూన్ 22న అనిల్ మేనన్ ఇంటర్వ్యూలు ఇస్తారని నాసా వెల్లడించింది. భారత్, ఉక్రెయిన్ తల్లిదండ్రులకు జన్మించిన అనిల్ మేనన్ అమెరికాకు చెందిన పౌరుడు. 2021లో ఆయన వ్యోమగామిగా ఎంపికయ్యారు. 2024లో 23 ఆస్ట్రోనాట్ క్లాస్ గ్రాడ్యుయేట్ అయ్యారు. అంతకుముందు హార్వర్డ్ నుంచి న్యూరోబయాలజీలో బ్యాచిలర్ డిగ్రీ, స్టాన్‌ఫోర్డ్ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్, మెడికల్‌లలో మాస్టర్ డిగ్రీలను అందుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన వ్యోమగామిగానే కాకుండా ఎమర్జెన్సీ మెడిసిన్ ఫిజీషియన్, మెకానికల్ ఇంజినీర్, అమెరికా స్పేస్‌ఫోర్స్ కర్నల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వ్యోమగామి కాకముందు అనిల్ మేనన్ నాసా ఎక్స్‌పెడిషన్ ఫ్లైట్ సర్జన్‌గా పనిచేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని వ్యోమగాములకు సహకరించేవారు. 2021లో నాసా తన వ్యోమగాముల బృందంలో అనిల్‌ను ఎంపిక చేసింది. రెండేళ్ల శిక్షణ తర్వాత 2024లో ఆయన వ్యోమగామిగా పట్టభద్రుడయ్యారు. నాటి నుంచి కక్ష్యలోకి తన మొదటి అంతరిక్ష యాత్ర కోసం సిద్ధమవుతున్నారు.

# ఉత్తర కాశ్మీర్‌లో కుంభవృష్టి..

-పలు ఇండ్లు ధ్వంసం..

-సురక్షిత ప్రాంతాలకు తరలిన ప్రజలు



**న్యూఢిల్లీ 17 జూన్ మహాప్రభ**
ఉత్తర కాశ్మీర్‌లోని పలు ప్రాంతాలను భారీవర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. అక్కడి బందిపోరా జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో కుంభవృష్టి కురుస్తోంది. గురేజ్ కంట్రోల్ పరిధి, తులైల్ వ్యాలీలో ఉన్న తార్టెయి కిలో అనే గ్రామంలో బుధవారం ఉన్నట్లుండి కుండపోత వర్షం కురిసింది. మేఘ విస్ఫోటనం కారణంగా ఈ ప్రాంతంలో ఒక్కసారిగా భారీ వర్షం నమోదైంది. దీంతో స్తానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి ఆగకుండా కురుస్తున్న ఈ వర్షం కారణంగా అక్కడ వరదలాంటి పరిస్థితి ఏర్పడింది. పైగా అనూహ్య వర్షం కావడంతో వర్షం నీటికి వ్యర్థపదార్థాలు కొట్టుకుపోతున్నాయి. కొన్ని చోట్ల రోడ్లపై పేరుకుపోయాయి. పలు చెట్లు కూలిపోగా, పదుల సంఖ్యలో ఇండ్లు ధ్వంసమయ్యాయి. వందల ఎకరాల్లో వ్యవసాయ భూములు నీట మునిగాయి. ఈ వర్షం కారణంగా ఆందోళన చెందిన పిల్లలతోసహా స్తానికులు ఇండ్లను విడిచిపెట్టి సురక్షిత, ఎత్తైన ప్రదేశాలకు వెళ్లిపోయారు. కొందరు తమ పెంపుడు జంతువుల్ని కూడా వెంట తీసుకుని వెళ్లారు. అయితే, ప్రస్తుతానికి ప్రజలంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వివరించారు. అయితే, జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో కుంభవృష్టి కురవడం సాధారణం. ఇటీవలి కాలంలో ఇది ఐదోసారి. గత జూన్ 4న బతోయ్ పర్వత ప్రాంతంలో కూడా కుండపోత వర్షం కురిసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు ఇలా అనేక చోట్ల కుంభవృష్టి కురిసింది. అయితే, ఈ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.

# విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో 'సైబర్ సెక్యూరిటీ'పై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్....



**హైదరాబాద్,జూన్ 17 (మహా ప్రభ ):**
హైదరాబాదులో గల విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీ మరియు ప్రముఖ ఐటీ శిక్షణా సంస్థ 'టెక్స్ అకాడమీ' సంయుక్త భాగస్వామ్యంతో 'సైబర్ సెక్యూరిటీ' అనే అంశంపై ప్రతిష్టాత్మక ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. దుర్గాసుకుమార్ గారు మాట్లాడుతూ... వారం రోజుల పాటు నిర్వహించనున్న ఈ "సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు" అధ్యాపకుల బోధనా నైపుణ్యాలు, పరిశోధనా సామర్థ్యాలు మరియు వృత్తిపరమైన విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ శిక్షణ విద్యార్థుల ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడానికి కూడా సహాయపడుతుందని పేర్కొన్నారు. కళాశాల సీఈఓ శ్రవణ గారు మాట్లాడుతూ... నేటి డిజిటల్ యుగంలో రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల నియంత్రణ, భద్రతా ప్రమాణాలపై అధ్యాపకులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకే ఈ ప్రత్యేక ఎఫ్‌డీపీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగం డీన్ డాక్టర్ రాజా విక్రమ్ మాట్లాడుతూ... అధ్యాపకులకు సరికొత్త సైబర్ సెక్యూరిటీ టూల్స్‌పై శిక్షణ ఇవ్వడం ద్వారా ఇంజనీరింగ్, ఐటీ విభాగాల ఫ్యాకల్టీ సాంకేతిక నైపుణ్యాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ మాట్లాడుతూ... ఈ శిక్షణలో ఇంజనీరింగ్,ఐటీ విభాగాల అధ్యాపకులు నేర్చుకున్న సరికొత్త అంశాలను విద్యార్థులకు బోధించి, వారిని భవిష్యత్తు సైబర్ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రోగ్రామ్ ఒక వంతెనలా పనిచేస్తుందని అన్నారు. సైబర్ సెక్యూరిటీ నిపుణుడు మరియు శిక్షకుడు శశిధర్ మాట్లాడుతూ... ఈ వారం రోజుల శిక్షణలో భాగంగా నెట్‌వర్క్ సెక్యూరిటీ, క్రిప్టోగ్రఫీ, క్లౌడ్ సెక్యూరిటీ, వెబ్ అప్లికేషన్ భద్రత, డిజిటల్ ఫోరెన్సిక్స్ మరియు సైబర్ చట్టాలు-కేస్ స్టడీస్‌పై అధ్యాపకులకు ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తామని వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు టెక్స్ అకాడమీ ప్రతినిధులు రంజిత్ కుమార్, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మెదక్ అభివృద్ధికి 'మైనంపల్లి' మార్క్

**రూ.7.50 కోట్లతో 81 పాఠశాలలకు రక్షణ గోడలు**



**మెదక్ జిల్లా -17,జూన్, (మహాప్రభ )**
ప్రజా సేవయే పరమావధి" అని నమ్మే నాయకుడు, మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ రావు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు.
మెదక్ జిల్లా భవిష్యత్తు అయిన పిల్లల భద్రత కోసం, గ్రామ పాలనకు వెన్నెముక అయిన స్కూలు భవనాల రక్షణ కోసం ఎమ్మెల్యే పట్టుబట్టి (యం జి ఎన్ ఆర్ ఇ జి యస్,)నిధుల కింద 7 కోట్ల 50 వేల రూపాయలులి తీసుకువచ్చారు. దీనితో 81 పాఠశాలలు, చుట్టూ కాంపౌండ్ వాల్స్‌లి నిర్మాణానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ మంజూరైంది. ఇది కేవలం నిధులు కాదు - ఎమ్మెల్యే దూరదృష్టి, ప్రజలపై ప్రేమకు నిదర్శనం అన్నారు.
గత 10 సంవత్సరాలు బి ఆర్ యస్ పాలనలో మెదక్ పిల్లలు గోడలు లేని స్కూళ్లలో, భద్రత లేని ప్రాంగణాల్లో చదువుకున్నారు. కానీ డా. రోహిత్ రావు గారు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఫైళ్లు కదిలించారు, అధికారులతో సమన్వయం చేశారు, మండలాల వారీగా యం ఎల్ ఎ 1. పాపన్నపేట 21 పనులు రూ.2.00 కోట్లు
2.శంకరంపేట రూ.18 పనులు రూ.1.57 కోట్లు
3.హవేలీ ఘనపూర్ 17 పనులు రూ 1.38 కోట్లు
4.రామాయంపేట 8 పనులు - రూ.75 లక్షలు
5. నిజాంపేట 7 పనులు రూ 45 లక్షలు
6. మెదక్ 5 పనులు రూ 50 లక్షలు
7. నర్సింగి 5 పనులు - రూ 35 లక్షలు
ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాటల్లో ఆయన లక్ష్యం. నా కల ఒక్కటే - మెదక్ బిడ్డ ప్రతి ఒక్కరూ సురక్షితంగా, గౌరవంగా చదువుకోవాలి. పాఠశాల గోడ లేకపోతే పిల్లల భద్రత ప్రశ్నార్థకం. గత ప్రభుత్వం ఈ చిన్న విషయం కూడా పట్టించుకోలేదు. కానీ నేను ఎమ్మెల్యే గా ఉన్నంత కాలం మెదక్ అభివృద్ధిలో ఒక్క ఇసుక రేణువు కూడా వృథా కానివ్వను. విద్య, వైద్యం - ఇవి రెండూ నా ప్రాణం. (యం జి ఎన్ ఆర్ ఇ జి యస్ )నిధులతో ఈ 7 కోట్ల పని చేయిస్తూనే, కూలీలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం" అని ఆవేదనతో అన్నారు. ప్రజల గుండెల్లో ఎమ్మెల్యే ఈ వార్త తెలియగానే మెదక్ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సంబరాలు చేసుకుంటున్నారు. "10 ఏళ్లు మోసం చేసిన బి ఆర్ యస్ కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు రోహిత్ అన్న" అని ప్రజలు కొనియాడుతున్నారు. కోట్ల నిధులు తెచ్చి పనులు చేస్తున్న ఎమ్మెల్యే మాకు కావాలి, కేవలం ఆరోపణలు చేసే నాయకులు వద్దన్నారు.

# యరగండ్లపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం

**మర్రిగూడ, 17 జూన్ మహాప్రభ**
మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. "కలిసి చదువుదాం -- కలిసి ఎదుగుదాం" అనే లక్ష్యంతో చిన్నారులు అమ్మవారి పటానికి ముందు స్లేటుపై అక్షరాలు రాసి విద్యాభ్యాసం ప్రారంభించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, "అక్షరాభ్యాసం వల్లే జీవితంలో వెలుగులు నింపుతాయి, జ్ఞానం పెరుగుతుంది, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చదువు సమాజంలో గౌరవం, అవకాశాలు కల్పిస్తుంది" అని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. "అక్షరాభ్యాసం మన హక్కు -- మన బాధ్యత" అని చదువు అవసరాన్ని చాటిచెప్పారు.



# వేద పండితుడు రంగనాథ శర్మకు ఘన సన్మానం



**షాద్‌నగర్, 17 జూన్ మహాప్రభ**
షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రధాన అర్చకులు రంగనాథ శర్మ అలియాస్ వాసు అయ్యగారుకు వాసవి కన్యకాంబ కిట్టి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా ఆయనకు, ఆయన సతీమణికి శాలువా కప్పి సన్మానించారు. "గత 20 సంవత్సరాలుగా అమ్మవారికి నిత్యం అర్చనాభిషేకాలు చేస్తూ ఆర్యవైశ్యుల మండలానికి ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న పండితుడు రంగనాథ శర్మ" అని సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సరాపు అనంతలక్ష్మి, కాల్వ భాగ్యలక్ష్మి, కుంచం జ్యోతి, గోదే శశికళ, పలబట్ల మేఘమాల, ఆకుల విజయలక్ష్మి, మల్లిపెద్ది మాధవి, ఉప్పల జమున, గుడుపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఎంపీపీఎస్ కంకల్‌లో ప్రీ-ప్రైమరీ టీచర్ల నియామకం

**తాడ్వాయి జూన్ 17 (మహాప్రభ)**
కన్కల్ గ్రామంలోని ఎంపీపీఎస్ (MPPS) పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అంకితభావం కలిగిన ఉపాధ్యాయులను ఆహ్వానిస్తున్నారు. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను స్వీకరించగల, సృజనాత్మక బోధనా విధానాలు కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశం. అభ్యర్థులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి అభ్యాసాన్ని ఆసక్తికరంగా మార్చే నైపుణ్యం కలిగి ఉండాలి. వినూత్న ఆలోచనలతో బోధన అందిస్తూ చిన్నారుల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించగల ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.




**అర్హతలు:**
చిన్నారుల విద్య పట్ల ఆసక్తి, అంకితభావం
సృజనాత్మక బోధనా నైపుణ్యాలు
పిల్లల కేంద్రిత (Child-Centered) బోధనా విధానం
మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నంబర్:
8712372967
"చిన్నారుల మనసుల్లో జ్ఞాన దీపాలు వెలిగించే ఉపాధ్యాయుల కోసం ఎంపీపీఎస్ కన్కల్ ఎదురుచూస్తోంది."

# ప్రభుత్వ బడిలో కూతురిని చేర్పించిన సర్పంచ్



**ఆమనగల్లు, 17 జూన్ మహాప్రభ**
ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచేందుకు ఆమనగల్లు మండలం శెట్టిపల్లి సర్పంచ్ జంగమ్మ వెంకటయ్య దంపతులు తమ కుమార్తెను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బుధవారం చేర్పించారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత వసతులు ఉన్నాయని.. తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు పిలుపునిచ్చారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఎంతో అభినందించారు.

# మండల పరిషత్ నిధులతో బోరు మోటర్

**కాలనీ వాసులకు కల నెరవేరింది. ఎమ్మెల్యే సహకారంతో**



**గాంధారి, జూన్ 17 (మహా ప్రభ)**
గాంధారి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ సంజువ్ యాదవ్ మాట్లాడుతూ..ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు, సహాయంతో నరేంద్ర కాలనీలో మండల ప్రజా పరిషత్ నిధుల నుండి బోరు మోటర్ వేయడం జరిగింది.కాలనీవాసులు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధారి గ్రామ పంచాయతీ పాలకవర్గం కాలనీ వాసులు, వార్డ్ మెంబర్స్, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ముగింపు దిశగా ధాన్యం కొనుగోళ్లు

**-జిల్లా రైతులకు 846.00 కోట్ల రూపాయలు చెల్లింపు**
**-507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు**
**కేంద్రాలలో కొనుగోలు పూర్తి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ జిల్లా -17జూన్ (మహాప్రభ )**



ధాన్యం కొనుగోలు ముగింపు దిశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా 93,950 మంది రైతుల నుంచి,4,10,166.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 81,301 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 846.00 కోట్లు జమచేశామన్నారు. ఈరోజు వరకు 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు.
రైతులు అధైర్య పడోద్దని, ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలుకు సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పాఠశాల, కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు

**-పాఠశాల బస్సులు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి**
**-భద్రత ప్రమాణాలు పాటించని బస్సులపై చట్టపరమైన చర్యలు**
**-విద్యార్థుల భద్రతలో రాజీ లేదు: మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్.**

**మెదక్ జిల్లా -17జూన్ (మహాప్రభ ).**



మెదక్ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ సంయుక్తంగా పాఠశాల, కళాశాల బస్సుల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాయి. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని విద్యాసంస్థల బస్సులను రవాణా శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీల్లో బస్సుల ఫిట్‌నెస్, బ్రేకులు, టైర్ల పరిస్థితి, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ డోర్, జీపీఎస్, సీసీ కెమెరాలు తదితర భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిర్దేశిత నిబంధనలను పాటించని వాహనాలపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, పాఠశాల యాజమాన్యాలు, కళాశాలల నిర్వాహకులు మరియు వాహన యజమానులు అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఫిట్‌నెస్ లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు వినియోగించరాదని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించేందుకు అన్ని విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

**-విద్యార్థులకు నాణ్యమైన విద్య కల్పించాలి**




**గాంధారి,17 జూన్ మహాప్రభ**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాంధారి మండల కేంద్రంలో విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, కలిసివిద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో రాణించాలని సూచించారు. నాణ్యమైన విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు,యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి నిధుల కోసం పోరాడినందుకే కేసులు

**నాంపల్లి కోర్టుకు హాజరైన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు.**

**ఎల్ బి నగర్ 17 జూన్ మహాప్రభ**
జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని డివిజన్లకు సమానంగా అభివృద్ధి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గతంలో బీజేపీ కార్పొరేటర్లు నిర్వహించిన ఆందోళన కార్యక్రమంపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నమోదు చేసిన కేసు విచారణ నిమిత్తం ఈరోజు నాంపల్లి కోర్టుకు బీజేపీ సీనియర్ నాయకుడు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి , బీజేపీ కార్పొరేటర్లు హాజరయ్యారు.
ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల తరపున అభివృద్ధి నిధులు కోరడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడినందుకు కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం బీజేపీ చేపట్టిన ఉద్యమాలను అణచివేసేందుకు అప్పటి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు.
ప్రజా సమస్యలపై బీజేపీ ఎల్లప్పుడూ రాజీలేని పోరాటం చేస్తుందని, రాజకీయ ఒత్తిళ్లు లేదా తప్పుడు కేసులు తమను ఏమాత్రం వెనక్కి తగ్గించలేవని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి నిధులు, పారదర్శక పాలన కోసం బీజేపీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు.
ప్రజా ప్రయోజనాల కోసం నిర్వహించిన ఆందోళనలు, ఉద్యమాలపై నమోదు చేసిన కేసులను చట్టపరంగా ఎదుర్కొంటామని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధి, సమాన నిధుల కేటాయింపు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# ఫిట్నెస్ లేని ప్రైవేట్ బస్సుల ను సీజ్ చేస్తాం

**శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి**

**శివ్వంపేట, జూన్ 17(మహాప్రభ):**





ప్రస్తుత సంవత్సరం పాఠశాలలు పునర్ ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలకు పాఠశాలకు తీసుకువెళ్లే బస్సులకు ఫిట్నెస్ లేకపోతే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తప్పకుండా చర్యలు తీసుకుంటామని. వేగాన్ని తగ్గించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఉందని మెదక్ జిల్లా శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, సూచించారు. బుధవారం నాడు మండల కేంద్రమైన శివ్వంపేట లో మండల పరిధిలోని పలు ప్రైవేటు బస్సులను ఆయన తనిఖీ చేసి పనులు సూచనలు డ్రైవర్లకు అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని తాము సూచించిన నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రతి బస్సు డ్రైవర్ కు లైసెన్సులు తప్పకుండా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రతి బస్సులో ఫైర్ గ్యాస్ తప్పకుండా ఉండాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రైవేటు బస్సుల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాల్సిన అవసరం బస్సు యాజమాన్యాల మీద ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులు భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని తమ పిల్లలకు భావించారని ఎస్ఐ మధుకర్ రెడ్డి, అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ప్రయాణ లక్ష్యమే తమ ముఖ్య ఉద్దేశం అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రైవేటు బస్సులో వైద్య బాక్సులు తప్పకుండా ఉంచాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అతివేగ నిర్లక్ష్య డ్రైవింగ్ ను తాము ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఎస్ఐ మధుకర్ రెడ్డి, ప్రతినిత్యం తనిఖీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన విజయరమణ రావు

**పెద్దపల్లి, -17జూన్ (మహాప్రభ ).**
హైదరాబాద్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించిన సందర్భంగా ఆయనతో పాటు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య, ఓదెల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రితో విప్ విజయరమణ రావు చర్చించారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి సభ్యులు పీఏసీఎస్ చైర్మెన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి



**దేవరకొండ డివిజన్ జూన్ 17 ( మహాప్రభ )**
కొండమల్లెపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు తిరుపతయ్య బుచ్చమ్మ దంపతుల కుమార్తె శివాని నిశ్చితార్థ శుభకార్యానికి హాజరైన పిసిసి సభ్యులు, పిఎసిఎస్ చైర్మెన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందమయంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శవ్వ కళ్యాణ్,దాసరి బాలకృష్ణ, శవ్వ మదర్, శవ్వ పెద్ద మదర్, శవ్వ అంజయ్య, శవ్వ మహేందర్, శవ్వ మల్లయ్య, శవ్వ తిరుపతయ్య, శవ్వ శివ, యేకుల వినోద్ తదితరులు పాల్గొని నూతన జంటకుశుభాకాంక్షలుతెలిపారు.

## చేపూరి అరుణ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జాలే నరసింహారెడ్డి



**దేవరకొండ డివిజన్ జూన్ 17( మహాప్రభ )**
నేడు చందంపేట మండలంలోని పెద్దమూల గ్రామానికి చెందిన చేపూరి అరుణ్ కుమార్ కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన విషయం తెలుసుకొని వారు అందుబాటులో లేని కారణంగా టెలిఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించి పెద్దమూల గ్రామానికి చెందిన ఆనంద్ ద్వారా దహన సంస్కారాల నిమిత్తం 10,000రూ,, అక్షరాల పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మన ప్రియతమ నాయకులుజాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆలయాల్లో సేవలందిస్తున్న కుమ్మరులను శాశ్వత పూజారులుగా నియమించాలి .

**ఎల్ బి నగర్ 17 జూన్ మహాప్రభ**
దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం వినతి
హైదరాబాద్ లోని యూసుఫ్ గూడ లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నివాసంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టీ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు నాయకత్వంలో సంఘం ప్రతినిధులు మంత్రి ని కలిసి పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల గ్రామాల్లో గ్రామ దేవతల ఆలయాలలో అనాదిగా కుమ్మర కులస్థులు దీప, ధూప, నైవేద్య సేవలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆలయ సంప్రదాయాలను పరిరక్షిస్తూ సేవలందిస్తున్న కుమ్మర్లను శాశ్వత పూజారులుగా గుర్తించి నియమించాలని కోరారు. అలాగే గ్రామ దేవతల



ఆలయాల్లో దీప, ధూప, నైవేద్యాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, సేవలందిస్తున్న పూజారులకు గౌరవ వేతనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయాల్లో పనిచేస్తున్న కుమ్మర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వు జి ఓ జారీ చేయాలని మంత్రికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.
వినతిపత్రాన్ని స్వీకరించిన దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సమాజానికి చెందిన ప్రముఖుడు, సీనియర్ పాత్రికేయులు ఆకారం మల్లేశం , తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి నాగపూరి నాగేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లెల శంకరయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి అగిరిశెట్టి వీరన్న, రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు ఎరుకొండ శ్రీనివాస్, సరూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు నడికుడ అశోక్ తదితరులు పాల్గొన్నారు. కుమ్మర్ల సంప్రదాయ వృత్తి, ఆలయ సేవలకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని సంఘం నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**గాంధారి, జూన్ 17 (మహా ప్రభ)**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలం నాగ్లూర్ గ్రామంలో ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం బాలగొల్ల స్వప్న, నిఖితభాయి పిర్యాదు మేరకు ఆమె భర్త బాల గొల్ల సుధాకర్ తండ్రి లింగారావు,గత రెండు రోజుల క్రితం సంఘటన నాగులూర్ గ్రామంలో చోటుచేసుకుంది. తన చేనువద్దకు భార్య భర్తలు ఇద్దరూ అడవిలో



ప్రాంతానికి నడుచుకుంటూ పోయినాడు, ఆ రోజు రాత్రి ఐనా తిరిగి రానందున, గతంలో అతడు కొన్ని రోజులు తిరిగి మళ్ళీ ఇంటికి వచ్చేవాడని, అలాగే వస్తాఫునుకున్నాం, ఐనా చుట్టాలు చుట్టుపక్కల వెతికినాము,అదేవిధంగా వెతుకుతుండగా నాగులూర్ పల్లెమీది అటవీ ప్రాంతంలో చెట్టుకు తన లుంగీతో ఉరేసుకొని చనిపోయినాడని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపార

## విద్యార్థుల భద్రత మా బాధ్యత..

# క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

### -కామారెడ్డి పోలీసుల సూచనలు;



**కామారెడ్డి, జూన్ 16 (మహా ప్రభ)**
నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్తలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని కామారెడ్డి పోలీసులు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల భద్రత తమ బాధ్యత అని పేర్కొంటూ పలు సూచనలు చేశారు. విద్యార్థులు కొత్త ఉత్సాహంతో చదువుపై దృష్టి సారించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా నేర్చుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పోలీసులు కోరారు. తోటివారితో స్నేహపూర్వకంగా మెలగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

**రోడ్డు భద్రతపై అప్రమత్తత అవసరం**
పాఠశాలలకు రాకపోకల సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్త వహించాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఏకాగ్రతతో వ్యవహరించాలని సూచించారు.

**సోషల్ మీడియా వినియోగంపై నియంత్రణ**
విద్యార్థుల విలువైన సమయాన్ని సోషల్ మీడియాలో వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని పోలీసులు తెలిపారు. భవిష్యత్తు లక్ష్యాల సాధనకు సమయపాలన, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు.

**వ్యసనాలకు దూరంగా ఉండాలి**
డ్రగ్స్, ఇతర చెడు అలవాట్లు జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. మంచి స్నేహాలను పెంచుకుని, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు.

**సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని పోలీసులు తెలిపారు.
విద్యార్థులు క్రమశిక్షణను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని, నూతన విద్యా సంవత్సరం విజయవంతం కావాలని కామారెడ్డి పోలీస్ శాఖ ఆకాంక్షించింది.

## కేపిహెచ్బి పోలీసుల చాకచక్యంతో

# ఏటీఎం మోసగాళ్ల అరెస్టు



**కూకట్పల్లి, జూన్ 17:( మహాప్రభ)**
కేపిహెచ్బి పోలీసుల వేగవంతమైన చర్యతో ఏటీఎంలలో వినూత్న పద్ధతిలో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులు అరెస్టయ్యారు. కస్టమర్లు నగదు డ్రా చేసుకునే సమయంలో ఏటీఎం నగదు స్లాట్‌కు ప్లాస్టిక్ షీట్ అమర్చి, డబ్బు బయటకు రాకుండా చేసి అనంతరం ఆ నగదును అపహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.
పోలీసుల వివరాల ప్రకారం, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక ఆధారాలను సేకరించిన కేపిహెచ్బి క్రైమ్ టీం కేవలం 24 గంటల్లోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుంది. అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**పోలీసులు తెలిపిన జాగ్రత్తలు:**
ఏటీఎంలో డబ్బు డెబిట్ అయినప్పటికీ నగదు బయటకు రాకపోతే వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు సమాచారం ఇవ్వాలి. సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి. ఏటీఎం కేంద్రాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా పరికరాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. నగదు ఉపసంహరణ సమయంలో ఏటీఎం యంత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించి, ఏవైనా అసాధారణ మార్పులు గమనిస్తే అప్రమత్తంగా ఉండాలి. ప్రజల ఆస్తులను రక్షించడంలో భాగంగా కేపిహెచ్బి పోలీసులు చూపిన చాకచక్యాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు మరోసారి హెచ్చరించారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ‘ ‘మార్నింగ్ వాక్ విత్ పీపుల్”

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ జూన్ 17( మహా ప్రభ )**
నేరేడుగొమ్ము మండలం, జోడుబావి తండా గ్రామంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నిర్వహించిన “మార్నింగ్ వాక్ విత్ పీపుల్” కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని వీధుల్లో ఆ గ్రామ సర్పంచ్ బానావత్ మంజునాథ్ తో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు.
ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా పాలన మరింత పారదర్శకంగా మరియు ప్రజలకు చేరువగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం జోడుబావి తండా గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల కల్పన, పొదుపు కార్యక్రమాల నిర్వహణతో పాటు మహిళల అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలు ఈ భవనంలో నిర్వహించబడతాయని తెలిపారు. మహిళలు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఈ సంఘ భవనం ఉపయోగపడుతుందని అన్నారు. తదనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు.
గతంలో మీ సొంత ఇంటి నిర్మాణం మధ్యలో ఆగిపోయిన అలాంటి ఇండ్లకు కూడా పై కప్పు (స్లాబ్) వేసుకోవడానికి ప్రభుత్వమే 2 లక్షల రూపాయలు మీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. దేవరకొండ నియోజకవర్గం మొత్తం 226 గుడిసెలో ఉన్నాయి.. వారందరికీ కూడా ఇందిరమ్మ ఇంట్లో ఇస్తున్నామని అన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేద కుటుంబాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చూడడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో ఉచిత పుస్తకాల పంపిణీ



**కరీంనగర్ రూరల్, జూన్ 17( మహా ప్రభ )**
: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న బడిబాట -- మనబడి, మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ తీగలగుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను మేయర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాల్లో ముందంజలో నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బండి సంజయ్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచిస్తూ, ప్రభుత్వ పాఠశాలలు విద్యతో పాటు క్రమశిక్షణను అలవరచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మేయర్ స్పష్టం చేశారు.

# తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



**తాడ్వాయి, జూన్ 17: (మహాప్రభ)**
కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్, బుధవారం తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసు ఫైళ్లు, దర్యాప్తు పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, నేరాల దర్యాప్తు విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడిగి వారి పనితీరును సమీక్షించారు. విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, చట్ట నిబంధనల మేరకే విధులు నిర్వర్తించాలని సిబ్బందికి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, జవాబుదారీతనంతో పనిచేయాలని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎస్‌హెచ్‌ఓ, ఎస్ఐ నరేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ విజయవంతమైన 12 ఏళ్ల పాలన

### -దేవరకొండ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**దేవరకొండ జూన్ 17( మహాప్రభ )**
ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవ చేయాలని, భారతదేశాన్ని అభివృద్ధి, ఆత్మనిర్భరత, జాతీయ భద్రత మరియు సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ వేదికపై విశిష్ట గుర్తింపు పొందిందని, పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విప్లవం మరియు జాతీయ భద్రత రంగాల్లో ఎన్నో చారిత్రాత్మక విజయాలు సాధించిందని పేర్కొన్నారు. అలాగే దేశం మరింత ప్రగతి సాధించి, “వికసిత భారత్ -- 2047” లక్ష్య సాధనలో ప్రధాని మోదీ నాయకత్వం కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్, నేతల వెంకటేష్ గిరిజన మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి వినోద్ రాథోడ్ చండీశ్వర్ నీల సుమన్ పున్న వెంకటేశ్వర్లు తిరుపతి గౌడ్ అవ్వారి చంద్రశేఖర్ జూలూరు శ్రీను సభావట్ లక్ష్మి , మునగపాటి చంద్రకళ తదితర కార్యకర్తలు, అయ్యప్ప స్వామి భక్తులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్‌తో యువకుడి మృతి

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ జూన్ 17( మహాప్రభ )**
“చందంపేట మండలం, పెద్దమూల గ్రామానికి చెందిన చేపూరి అరుణ్ కుమార్ (తండ్రి: ముఖంధ్) కరెంట్ షాక్‌కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందారు.” ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యే , ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు. అలాగే బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్వస్థితి కొండలు, కోరుట్ల మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకటయ్య, లింగాల నగేష్ గౌడ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.


# అధికారులకు ప్రత్యేక శిక్షణ శిబిరం



**పెద్దపల్లి, జూన్ 17( మహాప్రభ )**
జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బుధవారం అమర్‌చంద్ కల్యాణ మండపంలో నిర్వహించారు.ఈ శిక్షణలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, తహసీల్దార్ రాజయ్య, మాస్టర్ ట్రైనర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.రాబోయే సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జూన్ 17 ( మహా ప్రభ)**
చింతపల్లి మండలం, పోలేపల్లి రాంనగర్ గ్రామ సర్పంచ్ దొంతగోని యాదమ్మ రెండవ కుమారుడు దొంతగోని దశరథ్ - జ్యోతి దంపతుల పిల్లలకు నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే , వారు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పిల్లలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ



సభ్యులు మరియు గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే , ప్రజల ఆనందాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ జడ్పీటీసీ హరి నాయక్, పోలేపల్లి సర్పంచ్ దొంతగోని యాదమ్మ, వింజమూరు సర్పంచ్ యాది గౌడ్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్,వెంకటయ్య గౌడ్, నర్సింహారెడ్డి, మాస భాస్కర్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, దుబ్బాకుల మదార్ గౌడ్, పిట్టల దుర్గయ్య, కొప్పుల జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్, సిద్దగోని కృష్ణ గౌడ్, సిద్దగోని నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం

**- లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ జూన్ 17( మహా ప్రభ)**
చింతపల్లి మండలం, తీడేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన సందే వెంకటమ్మ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన



ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. అనంతరం నూతన గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే , సందే వెంకటమ్మ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, హౌసింగ్ ఏఈ చందు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్, తీడేడు మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, కొర్ర రాంసింగ్, సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ ఇడమోని వెంకటయ్య, ధరణిపతి రమణారావు, సందే లక్ష్మయ్య, శివర్ల శంకర్ యాదవ్, మురళి, సందే వెంకటయ్య, నర్సింహ, అంజయ్య, మీనారావు, కొరివి యాదగిరి, కొండల్, గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగోజిగూడలో స్టార్మ్ వాటర్ నాలా డైవర్షన్ పనులు వెంటనే నిలిపివేయాలి

**గడ్డి అన్నారం 17 జూన్ మహాప్రభ**
ఎల్ బి నగర్ నియోజకవర్గం లోని లింగోజిగూడ ప్రాంతంలో జనప్రియ అపార్ట్‌మెంట్స్ సమీపంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు అధికారుల కనుసన్నల్లో చేపడుతున్న స్టార్మ్ వాటర్ నాలా డైవర్షన్ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ ఎల్ బి నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, వివిధ డివిజన్‌ల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని లింగోజిగూడ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ నిధులతో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన



స్టార్మ్ వాటర్ నాలాను కొందరు ప్రైవేట్ వ్యక్తుల ప్రయోజనాల కోసం మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ నాలా డైవర్షన్ వల్ల భవిష్యత్తులో లింగోజిగూడ ప్రాంతం తీవ్ర ముంపు సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న నాలా డైవర్షన్ పనులను వెంటనే నిలిపివేసి, ఇప్పటికే ఉన్న నాలాను యథాతథంగా కొనసాగించాలని, అలాగే నాలాలో డీసిల్టేషన్ పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శ్రీ కార్తీక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఈఈ కార్తీక్ స్పందిస్తూ, జరుగుతున్న నాలా పనులకు సంబంధించి వెంటనే నోటీసులు జారీ చేసి పనులను నిలిపివేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న నాలాలో డీసిల్టేషన్ పనులను కూడా అత్యవసరంగా ప్రారంభిస్తామని సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, లింగోజిగూడ ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# మహిళలే సమాజానికి వెన్నెముక

**- ఎల్‌బీ నగర్ బీఆర్ఎస్ మహిళల సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్ 17 జూన్ మహాప్రభ**
ఎల్ బి నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి ఆధ్వర్యంలో సాగర్ రింగ్ రోడ్డులోని ఓ ప్రైవేట్ హాల్‌లో నిర్వహించిన మహిళల సమావేశంలో ఎల్ బి నగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలే సమాజానికి వెన్నెముక అని, వారి ఆర్థిక, సామాజిక సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని, మహిళల అభ్యున్నతికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు.
ఎల్ బి నగర్ నియోజకవర్గ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, పార్టీ బలోపేతం కోసం మహిళా నాయకురాళ్లు మరింత చురుకుగా





పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.
ఈ సమావేశంలో మహిళల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హస్తినాపురం మాజీ కార్పొరేటర్ పద్మనాయక్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లిశ్వరి రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు నాగలక్ష్మి, లత, ఆదిలక్ష్మి, కొసనం ధనలక్ష్మి, అంజలి గౌడ్, శైలజ, శిల్పారెడ్డి, విజయగౌడ్, నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు రమాదేవి, కల్పన, శోభా, పావని, దేవి, ఉమాదేవి, విజయలక్ష్మి, మేరీ, ప్రభావతి, ఉద్యమకారులు కళాపూర్ణ, వరలక్ష్మి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. మహిళల భాగస్వామ్యంతో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.

# నూతన ఆర్టీసీ బస్సు సేవలు

**గంగాధర, 17 జూన్ మహాప్రభ**
దశాబ్దాలుగా రవాణా సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్న తిప్పయిపల్లి, మల్కాపూర్, మల్లాపూర్ గ్రామాల ప్రజల కల నెరవేరింది.మానకొండూర్ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం బుధవారం నూతన ఆర్టీసీ బస్సు సేవలను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. గ్రామ ప్రజలతో కలిసి కొంతదూరం ప్రయాణించిన ఆయన, నియోజకవర్గంలో రవాణా సదుపాయం లేని ప్రతి



గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ బస్సు కరీంనగర్ నుండి బయలుదేరి గంగాధర, మల్లాపూర్, మల్కాపూర్, తిప్పయిపల్లి మీదుగా వేములవాడ వరకు ప్రయాణించనుంది.గ్రామ ప్రజల రవాణా సమస్యలు తొలగించేందుకు ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభమయ్యాయి.

# శేరిపల్లి తండాలో అమ్మ మాట అంగన్వాడి బాట

**-సూపర్వైజర్, డి, చిట్టెమ్మ**




**దేవరకొండ జూన్ 17( మహాప్రభ )**



బుధవారం దేవరకొండ మండలం శేరిపల్లి పెద్దతండ అంగన్వాడి కేంద్రం నందు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో డి చిట్టెమ్మ సూపర్వైజర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయాలని అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ కార్యక్రమాలు, వర్క్ బుక్స్, ప్లే మెటీరియల్ ,ఆట పాటల ద్వారా విద్య, అనుబంధ పోషకాహారం, గర్భిణీ స్త్రీలకు, బాలింత తల్లులకు, ప్రీస్కూల్ పిల్లలకు, ఆరోగ్య లక్ష్మి భోజనం అందించడం జరుగుతున్నదని తెలియపరిచారు.. గ్రామ సర్పంచ్ భావు సింగ్ మాట్లాడుతూ చిన్నపిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపడం వల్ల పిల్లలు ఇబ్బందులు పడతారని గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూల్ , అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించాలని ప్రభుత్వం నుంచి అందించే పథకాలు అర్హులైన వాళ్ళందరూ అందుకోవాలని తెలియపరిచారు.. ఈ కార్యక్రమంలో శేరిపల్లి సర్పంచ్ పద్మ/బలరాం, వార్డ్ మెంబర్లు శంకర్,స్వామి, ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం. ఎల్లయ్య, స్కూల్ టీచర్ సామ్రాజ్యం అంగన్వాడీ టీచర్స్ శాంతాబాయి, పద్మ, సునీత, గ్రామ పెద్దలు, బాల్కోటి,శ్రీను, ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ సునీత, తదితరులు పాల్గొన్నారు

# ‘నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు’

**-పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి**




**శివంపేట, జూన్ 17(మహాప్రభ):**
శివంపేట మండలంలోని పీఏసీఎస్ కేంద్రంలో రైతులకు వడ్ల విత్తన బస్తాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో RNR-15048, JGL-27356 రకాల ధృవీకరించిన వడ్ల విత్తన బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక్కో విత్తన బస్తాను రూ.1,020 ధరకు అందజేశారు. నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, వ్యవసాయ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విత్తన బస్తాలను స్వీకరించారు.

# నాయకోటి పవన్ కుమార్ చేతుల మీదుగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

**కొత్తపేట 17 జూన్ మహాప్రభ**



స్నేహపురి కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ కార్యాలయాన్ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, నమ్మకం, నాణ్యమైన సేవలే విజయానికి పునాదులని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ సంస్థ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, నిర్వాహకులు వ్యాపార రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు. కార్యాలయ నిర్వాహకులు ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించి, కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, కాలనీ వాసులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఎంపీడీవోగా పదోన్నతి పొందిన ఎంపీవో రత్నాకర్ రావు

**ఖానాపూర్, 17 జూన్ మహాప్రభ**
ఖానాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా పనిచేస్తున్న రత్నాకర్ రావుకు పదోన్నతి లభించింది. బుధవారం నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయనను అదిలాబాద్ జిల్లాకు ఎంపీడీవోగా కేటాయించారు.రత్నాకర్ రావు ఖానాపూర్ పట్టణానికి చెందినవారు. జూనియర్ అసిస్టెంట్‌గా, సీనియర్ అసిస్టెంట్‌గా, అనంతరం ఎంపీవోగా విధులు నిర్వహించారు. స్థానికునికి ఎంపీడీవో పదోన్నతి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.రత్నాకర్ రావు పదోన్నతితో ఖానాపూర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# బిజినెస్

## మరోసారి లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

**-340 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్**



భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాలబాటలో నడుస్తున్నాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ ఇన్వెస్టర్లు లాభపడ్డారు. బుధవారం బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ రెండూ లాభాల్లోనూ ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 347.14 పాయింట్లు పెరిగి 77,155.62 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 96.55 పాయింట్లు పెరిగి 24,085.70 వద్ద ముగిశాయి. నిఫ్టీ మైక్రోక్యాప్ 250 షేర్లు 1.09 శాతం, నిఫ్టీ ఆటో షేర్లు 0.62 శాతం నష్టపోయాయి.అయితే, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 2.11 శాతం లాభపడింది. ఉదయం నుంచి ట్రేడింగ్ లాభాలబాటలోనే నడిచింది. బీఎస్ఈ30 సూచీలో భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, టాటాస్టీల్, ఎటర్నల్, టైటాన్, ఇన్ఫోసిస్ లాభాలు పొందగా, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, ఏసియన్ పెయింట్స్, అల్ట్రా సిమెంట్, మారుతి షేర్లు నష్టపోయాయి. ఐడీబీఐ బ్యాంక్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఒక దశలో 18 శాతం లాభపడగా, చివరకు 16 శాతం లాభంతో ముగిసింది. అలాగే, టాటా మోటార్స్ ప్యాసింజర్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఒక దశలో 10 శాతం నష్టపోగా, చివరకు 8.10 నష్టంతో ముగిసింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాయి. ఈ రోజు బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అలాగే, ఔన్స్ బంగారం ధర అంతర్జాతీయ మార్కెట్లో 4329 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత రూపాయి 1.2 శాతం బలపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.52గా ఉంది. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం, హార్మూజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోనుండటం, చమురు ధరలు తగ్గడం మార్కెట్‌లో సానుకూల ఫలితాలకు కారణమైంది. అలాగే, వడ్డీ రేట్లపై అమెరికాకు చెందిన ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఈరోజు తీసుకోనున్న నిర్ణయంపై ఇన్వెస్టర్లు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## పసిడి ప్రియులకు ఊరట
# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు..

**హైదరాబాద్,**
గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్న బంగారం ధరలు బుధవారం స్వల్పంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, డాలర్ విలువలో మార్పుల కారణంగా దేశీయంగా పసిడి ధరల్లో కొంత మేర క్షీణత నమోదైంది. ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంతో పాటు దేశవ్యాప్తంగా బుధవారం బంగారం మరియు వెండి ధరలు ఏ విధంగా ఉన్నాయో కింద చూద్దాం.

**బుధవారం బంగారం ధరలు (22 క్యారెట్లు 24 క్యారెట్లు)**



22 క్యారెట్ల బంగారం (ఆభరణాల బంగారం):
బుధవారం మార్కెట్‌లో 10 గ్రాముల (తులం) 22 క్యారెట్ల బంగారం ధరపై సుమారు రూ. 150 నుండి రూ. 200 వరకు తగ్గుదల కనిపించింది. దీంతో ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో (హైదరాబాద్, విజయవాడ) 10 గ్రాముల ధర సుమారు రూ. 66,500 నుండి రూ. 67,000 మధ్య ట్రేడ్ అవుతోంది.
24 క్యారెట్ల బంగారం (ప్యూర్ గోల్డ్):
అదేవిధంగా, అత్యంత స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర ప్రస్తుతం మార్కెట్‌లో సుమారు రూ. 72,550 నుండి రూ. 73,100 మధ్య కొనసాగుతోంది.
**గమనిక:** పైన పేర్కొన్న ధరలు మార్కెట్ అంచనాల ప్రకారం ప్రాథమికంగా ఇవ్వబడినవి. స్థానిక జ్యువెలరీ దుకాణాల్లో వీటికి అదనంగా జీఎస్టీ మరియు మేకింగ్ ఛార్జీలు (తయారీ కూలి/తరుగు) వర్తిస్తాయి. కాబట్టి కొనుగోలు చేసే ముందు ఒకసారి స్థానిక ధరలను సరిచూసుకోవడం మంచిది.
**వెండి ధర కూడా డౌన్..**
బంగారంతో పాటే వెండి కూడా బుధవారం స్వల్పంగా కిందకు దిగివచ్చింది. దేశీయ మార్కెట్‌లో కిలో వెండి ధరపై సుమారు రూ. 300 నుండి రూ. 500 వరకు తగ్గుదల నమోదైంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర సుమారు రూ. 91,500 నుండి రూ. 92,500 మధ్య కొనసాగుతోంది.

# విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.

**అత్యంత చౌక ధరకే విమాన ప్రయాణం..**
**బేసిక్ ఫేర్ ఆప్షన్ వచ్చేసింది..**

ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. సామాన్య, మధ్యతరగతి ప్రజల కోసం అత్యంత తక్కువ ధరకే విమాన టికెట్లను అందించనున్నట్లు తెలిపింది. దేశీయ విమానాల్లో ఈ ఆఫర్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బేసిక్ ఫర్ ఫ్యామిలీ ఆప్షన్ ప్రవేశపెట్టింది. అయితే ఆఫర్‌లో కాంప్లిమేటరీ భోజన సదుపాయం అందుబాటులో ఉండదు. కేవలం టీ, కాఫీ ఫండ్ పానీయాలు మాత్రమే అందిస్తారు. ఈ ఆఫర్ కింద కేవలం ఎకానమీ క్లాస్‌లో మాత్రమే ప్రయాణించడానికి వీలుంటుందని ఎయిరిండియా స్పష్టం చేసింది. ఇక దీంతో పాటు వేల్యూ, క్లాసిక్, ఫ్లెక్స్ టికెట్ల ఆప్షన్లను కూడా ప్రయాణికులు ఎంచుకోవచ్చని పేర్కొంది.
ఆ ప్లాన్లు కొనసాగింపు



క్లాసిక్, ఫ్లెక్స్, వేల్యూ ఆప్షన్లు ఎంచుకుంటే కాంప్లిమెంటరీ భోజనంతో పాటు ఇతర ప్రయోజనాలు అన్నీ ఉంటాయని ఎయిరిండియా స్పష్టం చేసింది. ప్రస్తుతానికి ఎంపిక చేసిన కొన్ని రూట్లలో ఇది అందుబాటులో ఉంటుంది. ప్రయాణికుల నుంచి వచ్చే స్పందన చూసిన తర్వాత ఛార్జీల కొనసాగింపు ఉండనుంది. అయితే ఈ చౌక ప్లాన్ ఎంపిక అనేది స్వచ్ఛంధంగా ఉంటుందని, ప్రయాణికులు తమ నిర్ణయం మేరకు ఆప్షన్ ఎంచుకోవచ్చని తెలిపింది. బేసిక్ ఫేర్ ఆప్షన్‌తో పాటు ప్రస్తుతం ఉన్న క్లాసిక్, ఫ్లెకస్, వాల్యూ ప్లాన్లు కొనసాగుతాయని ఎయిరిండియా చెప్పుకొచ్చింది.
ఫుడ్ బుక్ చేసుకోవచ్చు..
బేసిక్ ఫేర్ ఆప్షన్ కింద 15 కిలోల చెక్ ఇన్ బ్యాగేజీ, 7 కిలోల కేబిన్ బ్యాగేజీ అనుమతి ఉంటుందంది. అయితే ప్లాన్ ఎంచుకున్నవారు విడిగా ఫుడ్ బుక్ చేసుకోవచ్చు. ప్రయాణానికి 24 గంటల్లోపు బుకింగ్ చేసుకునే అవకాశం అందుబాటులో ఉంది. ఈ బేసిక్ ప్లాన్ కింద వెజ్, నాన్ వెజ్, జైన్, డయాబెటిక్ మీల్స్ అందుబాటులో ఉంటాయని ఎయిరిండియా స్పష్టం చేసింది.ఎంత చెల్లించాలనే విషయంలో కస్టమర్లకు పూర్తి అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ బేసిక్ ఫేర్ ఫ్యామిలీ ఆప్షన్ తీసుకొచ్చారు. ఇక ఎకాననీ క్లాస్‌లో ప్రయాణించేవారిపై భారాన్ని తగ్గించేందుకు ఈ టికెట్లు ఉపయోగపడతాయని స్పష్టం చేసింది. సామాన్యులకు కూడా విమాన ప్రయాణానికి అందించడంలో ఈ ప్లాన్ ఉపయోగపడుతుందని ఎయిరిండియా తెలిపింది. ప్రయాణికులు ఈ ప్లాన్‌ను ఉపయోగించుకోవాలని సూచించింది.

# సెంచరీతో ఇషాన్ కిషన్ అరుదైన ఘనత!

టీమిండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయి అందుకున్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో బుధవారం లక్నో వేదికగా జరిగిన రెండో వన్డేలో సెంచరీ చేయడం ద్వారా ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అద్వితీయమైన బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్ 71 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ కిషన్‌కు ఇది రెండో వన్డే శతకం. 79 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 125 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగులు జోడించాడు.అయితే ఈ



మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ తన 33వ పరుగుతో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 28 మ్యాచ్‌ల్లో 967 పరుగులు చేశాడు. అయితే 966 బంతుల్లోనే ఇషాన్ కిషన్ 1000 పరుగులు చేయడం గమనార్హం. వన్డేల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ కిషన్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హార్దిక్ పాండ్యా, కేదార్ జాదవ్, కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్, ఎంఎస్ ధోనీ ఇషాన్ కిషన్ కంటే ముందు వరుసలో ఉన్నారు.ఇషాన్ కిషన్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా శతకంతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వన్డేల్లో అఫ్గానిస్థాన్‌పై అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాటర్‌గా కూడా ఇషాన్ కిషన్ నిలిచాడు. ఇయాన్ మోర్గాన్, రోహిత్ శర్మ మాత్రమే ఈ జాబితాలో ఇషాన్ కిషన్ కంటే ముందున్నాడు.

# అల్జీరియాపై మెస్సి హాట్రిక్ గోల్స్

ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హాట్రిక్ కాగా అర్జెంటీనా తరపున 11వ హాట్రిక్ కావడం విశేషం. ఈ ట్రెబుల్ తో వరల్డ్ కప్‌లో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గోల్స్ చేసిన ప్లేయర్‌గా మెస్సి నిలిచాడు.ఈ మ్యాజికల్ ఈవెనింగ్ మెస్సి లైఫ్ లో చాలా స్పెషల్ గా నిలిచిపోతుంది. మెస్సి 2006 లో జర్మనీ వేదికగా సెర్బియా, మోంటెనెగ్రోపై వరల్డ్ కప్ డెబ్యూ మ్యాచ్ ఆడి గోల్ కొట్టాడు. సరిగ్గా 20 ఏళ్ల తర్వాత అదే రోజున ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. అర్జెంటీనా తరఫున 200వ అప్పీయరెన్స్ ఇచ్చిన ఈ ఎనిమిది సార్లు బ్యాలన్ డి ఓర్ విన్నర్, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తర్వాత ఐదు వేర్వేరు వరల్డ్ కప్ ఎడిషన్లలో గోల్స్ చేసిన సెకండ్



ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. ఈ హాట్రిక్ తో మెస్సి వరల్డ్ కప్ టోటల్ గోల్స్ సంఖ్య 16కు చేరింది. జర్మనీ లెజెండ్ మిరొస్లావ్ క్లోజ్ చాలా కాలంగా మెయింటైన్ చేస్తున్న ఆల్ టైమ్ గోల్ స్కోరింగ్ (16 గోల్స్) రికార్డును మెస్సి సమం చేశాడు. అర్జెంటీనా డిఫెన్స్ టైటిల్ రేసులో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో మెస్సి ఈ రికార్డును బ్రేక్ చేయడం చాలా ఈజీ అని అనిపిస్తోంది.మెస్సి సృష్టించిన విధ్వంసం వల్ల ఇతర ఫుట్‌బాల్ స్టార్స్ చేసిన అద్భుతాలు మరుగునపడిపోయాయి. ఫ్రాన్స్ ఫార్వర్డ్ ప్లేయర్ కిలియన్ ఎంబాపె సైతం సెనెగల్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసి తన టీమ్‌ను 3-1 తో గెలిపించాడు. ఎంబాపె వరల్డ్ కప్‌లో తన టోటల్ గోల్స్ సంఖ్యను 14కు చేర్చి వెస్ట్ జర్మనీ గ్రేట్ గెరార్డ్ ముల్లర్ సరసన ఫోర్త్ ప్లేస్ లో నిలిచాడు. ఇటు నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్ కూడా ఇరాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ కొట్టి తన టీమ్‌కు 4-1 తో బిగ్ విక్టరీ అందించాడు. కానీ ఆ నైట్ మాత్రం కంప్లీట్‌గా అర్జెంటీనా ఐకాన్ మెస్సినే తన మాయతో హైజాక్ చేశాడు.అర్జెంటీనా టీమ్ కాన్సాస్ సిటీకి వచ్చినప్పటి నుంచి అక్కడ 'మెస్సి మేనియా' పీక్స్‌కు చేరింది. ఆరోహెడ్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నీ మెస్సి ఫ్యాన్స్‌తో కిక్కిరిసిపోయాయి. ఐకానిక్ నంబర్ 10 జెర్సీలు వేసుకున్న వేలాది మంది ఫ్యాన్స్ నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ కు హోమ్ గ్రౌండ్ అయిన ఈ స్టేడియాన్ని బ్లూ అండ్ వైట్ కలర్‌తో నింపేశారు. రోసారియో నుంచి వచ్చిన తమ హీరోను పొగుడుతూ పాటలు పాడుతూ స్టేడియంలో హోరెత్తించారు. అమెరికాలో మెస్సి క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో ఈ మ్యాచ్ ప్రజెంటేషన్ స్పష్టం చేసింది.

# స్పోర్ట్స్

## అఫ్గాన్-ఏపై భారత్-ఏ ఘన విజయం



ముక్కోణపు వన్డే సిరీస్‌లో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్-ఏ అదరగొట్టింది. అఫ్గానిస్థాన్-ఏతో బుధవారం జరిగిన మ్యాచ్ సమష్టిగా రాణించిన భారత్-ఏ 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్ నిషాంత్ సింధు(4/31) నాలుగు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ విజయంతో ఈ ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 319 పరుగుల భారీ స్కోర్ చేసింది. ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 58), తిలక్ వర్మ(75 బంతుల్లో 5 ఫోర్లతో 59), కుమార్ కుశాగ్ర(67 బంతుల్లో 5 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), రుతురాజ్ గైక్వాడ్(31 బంతుల్లో 4 ఫోర్లతో 30), విప్రజ్ నిగమ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 30) పర్వాలేదనిపించారు. అఫ్గాన్-ఏ బౌలర్లలో ఫరిదూన్, అబ్దుల్లా అహ్మద్‌జై , ఫర్మనుల్లా రెండేసి వికెట్లు తీయగా.. జహీర్ ఖాన్ ఒక వికెట్ పడగొట్టాడు.అనంతరం అఫ్గానిస్థాన్-ఏ 36.5 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. బహీర్ షా(52 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఫైసల్(56 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 46) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో నిశాంత్ సింధు(4/31)తో పాటు యశ్ ఠాకూర్(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. అన్షుల్ కంబోజ్, విప్రజ్ నిగమ్, సూర్యాన్ష్ షెడ్గే, అనుకుల్ రాయ్ తలో వికెట్ తీసారు. ఈ ముక్కోణపు సిరీస్‌లో 4 మ్యాచ్‌ల్లో 2 గెలిచిన భారత్ మెరుగైన రన్‌రేట్‌తో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శ్రీలంక-ఏ, అఫ్గానిస్థాన్-ఏ మధ్య జరిగే ఆఖరి మ్యాచ్ ఫలితంతో ఈ సిరీస్ ఫైనలిస్ట్‌లు ఎవరనేది తేలనుంది. ఈ మ్యాచ్‌లో అఫ్గాన్-ఏ ఓడితే భారత్-ఏ, శ్రీలంక-ఏ ఫైనల్లో తలపడనున్నాయి. అఫ్గానిస్థాన్-ఏ గెలిస్తే.. మెరుగైన రన్ రేట్ ఉన్న జట్లకు ఫైనల్ బెర్త్ దక్కనుంది. భారత్‌కు మెరుగైన రన్‌రేట్ ఉన్న నేపథ్యంలో ఫైనల్ బెర్త్ ఖరారు అయింది.

## మా ఇంటి బంగారంలో
# సమంత పవర్‌ఫుల్ రోల్




టాలీవుడ్ నటి సమంప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ యాక్షన్ డ్రామా, రిలీజ్‌కు ముందే పెట్టిన పెట్టుబడిని పూర్తిగా రికవరీ చేసుకొని లాభాల బాట పట్టింది. ఈ విషయాన్ని 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై చిత్ర నిర్మాత హిమాంక్ దువ్వూరు అధికారికంగా ప్రకటించారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమాను రూ. 25 కోట్ల నుంచి రూ. 30 కోట్ల మధ్య బడ్జెట్‌తో నిర్మించారు. అయితే థియేట్రికల్, నాన్-థియేట్రికల్ (ఓటీటీ, శాటిలైట్) హక్కులకు మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడటంతో, అన్ని డీల్స్ రిలీజ్ వారంలోనే విజయవంతంగా క్లోజ్ అయినట్లు తెలుస్తుంది. ఫలితంగా సినిమా విడుదలకు ముందే సేఫ్ జోన్‌లోకి వచ్చేసింది. ప్రస్తుత మార్కెట్‌లో ఒక మహిళా ప్రధాన తెలుగు చిత్రానికి ఇంతటి క్రేజ్ రావడం బలమైన కమర్షియల్ సిగ్నల్ అని చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా నిర్మాత హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ సినిమా స్క్రీన్‌పైకి రాకముందే పూర్తి పెట్టుబడిని రికవర్ చేయడం 'మా ఇంటి బంగారం'పై మార్కెట్‌కు ఉన్న నమ్మకానికి నిదర్శనం. సమంత పవర్‌ఫుల్ ప్రెజెన్స్, మా కథపై మేం పెట్టుకున్న నమ్మకం ఈ రోజు కమర్షియల్‌గా రిఫ్లెక్ట్ అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ సమంతతో 'జబర్దస్త్', 'ఓ బేబీ' తర్వాత నాకు ఇది మూడో సినిమా. నాపై నమ్మకంతో తనే ఈ ప్రాజెక్ట్‌ను నా దగ్గరకు తీసుకువచ్చింది. జూన్ 19న థియేటర్లలో మీరు సమంతను పది రెట్లు ఎక్కువ పవర్‌ఫుల్‌గా చూస్తారు. ఇది నా ప్రామిస్ అంటూ చెప్పకోచ్చింది. 2023లో వచ్చిన 'ఖుషి' చిత్రం తర్వాత సమంత పూర్తిస్థాయిలో వెండితెరపై కనిపించనున్న చిత్రమిదే. 2024లో వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌లో మెరిసిన ఆమె, 2025లో తన సొంత నిర్మాణంలో వచ్చిన 'శుభం' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించారు. మళ్లీ మూడేళ్ల తర్వాత థియేటర్లలో ఆమె నటిస్తున్న లీడ్ రోల్ మూవీ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఇదిలావుంటే సమంత ప్రస్తుతం గర్భవతి అన్న వార్త ఇప్పుడు అభిమానుల్లో ఆనందం నింపుతోంది. అయితే దీనిపై అటువైపు నుంచి స్పష్టత రావాల్సి ఉంది.



హాట్ పోజులతో ప్రగ్యా జైస్వాల్ పరువాలు..

# ఆల్ఫా ట్రైలర్ విడుదల




యష్ రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మక స్పై యూనివర్స్ నుంచి వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'ఆల్ఫా' అధికారిక ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆలియా భట్, శర్వరీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కు శివ్ రావైల్ దర్శకత్వం వహించారు. బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఆల్ఫా' చిత్రం వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో వస్తున్న మొట్టమొదటి మహిళా ప్రధాన స్పై యాక్షన్ థ్రిల్లర్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్‌లో భారతదేశపు తదుపరి తరం సైనికులను తయారు చేసే రహస్య ప్రోగ్రామ్ 'ఆల్ఫా' చుట్టూ కథ తిరుగుతున్నట్లు చూపించారు. 'గొర్రెలా కాదు? తోడేలులా జీవించాలి' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఇక ట్రైలర్‌లో ఆలియా భట్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించారు. శర్వరీతో కలిసి భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, గూఢచర్యం, హెవీ కాంబాట్ ట్రైనింగ్ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. 'ది రైల్వే మెన్' ఫేమ్ శివ్ రావైల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మాణంలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.


# లాయర్ పాత్రలో కీర్తి సురేశ్

## జులై 24న విడుదల కానున్న సత్తియవాన్ సావిత్రి



ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకత్వంలో, కథానాయిక కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కోర్టు రూమ్ డ్రామా చిత్రం 'సత్తియవాన్ సావిత్రి' విడుదల తేదీ ఖరారైంది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని కీర్తి తన ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా పంచుకున్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో కీర్తి సురేశ్ న్యాయవాదిగా ప్రత్యర్థిని సవాల్ చేస్తున్నట్లు కన్పించింది. ఈ పోస్టర్‌పై అభిమానులు స్పందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మరో పవర్‌ఫుల్ పాత్రలో కీర్తిని చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ కామెంట్లు పెట్టారు. ఈ చిత్రం గురించి దర్శకుడు ప్రవీణ్ ఎస్ విజయ్ ఇటీవల మాట్లాడుతూ.. 'న్యాయానికీ, చట్టానికీ మధ్య తేడా ఉంటుంది. తన భర్త కేసులో భాగమైన సావిత్రి అనే న్యాయవాది కథే ఈ చిత్రం. ఆమె న్యాయం కోసం పోరాడుతుంటే, ఆమె సీనియర్‌కు మాత్రం చట్టమే ముఖ్యం. పరిస్థితుల కారణంగా ఆమె తన సీనియర్‌తోనే తలపడాల్సి వస్తుంది' అని తెలిపారు. 'హార్ట్ బీట్' ఫేమ్ చారుకేశ్ ఇందులో కీర్తి భర్తగా నటిస్తున్నారు. ఇక కీర్తి తదుపరి ఓ భారీ బ్జడెట్ రొమాంటిక్ థ్రిల్లర్ కోసం ప్రముఖ దర్శకుడితో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ భారీస్థాయిలో రూపొందనుందని, ఇప్పటివరకు చేయని జోనర్‌లో ఆమె కనిపించనున్నారని టాక్. అటు కీర్తి, రాజ్‌కుమార్ రావ్ జంటగా నటించిన 'రఫ్తార్' చిత్రం కూడా విడుదల కానుంది.

## పెద్ది నుంచి చికిరి చికిరి ఫుల్ సాంగ్ విడుదల




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటించిన సూపర్ హిట్ చిత్రం 'పెద్ది' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'చికిరి చికిరి' అనే పాటకి సంబంధించిన ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్, మాస్ కొరియోగ్రఫీ హైలైట్‌గా నిలిచాయి. చరణ్ రగ్డ్ లుక్‌లో, ఊర మాస్ స్టెప్పులతో ఇరగదీయగా, జాన్వీ కపూర్ ట్రెడిషనల్ అవుట్‌ఫిట్‌లో కుర్రకారు మతులు పోగొడుతోంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com